

## నిజాం దొరలను ఎదిరించిన వీర వనిత చాకలి ఐలమ్మ: మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్

**జవహర్ నగర్, సెప్టెంబర్ 10, (ప్రజాస్వరం):**

భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం నిజాం దొరలను ఎదిరించి పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జవహర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శాంతి కోటేష్ గౌడ్ అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ నగర్ దొబి ఘాట్ లో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. నిజాం దొరలను ఎదిరించి పోరాడి చరిత్రలో చిరస్థాయిగా ఆమె అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లా వినయ్, గజ్వేల్ శంకర్, పొలాస సాయి రఫీక్, డి ఎస్ ఎస్ వెంకటేష్ మంద ఆనంద్ ,రాజు యాదవ్, ఎరుకల వెంకటయ్య స్వామి,కరుణాకర్ ముక్క నర్సిములు తదితరులు పాలుగోన్నారు.

## జవహర్ నగర్ లో అక్రమ నిర్మాణాల కూల్చివేత

**జవహర్ నగర్, సెప్టెంబర్ 10, (ప్రజాస్వరం):**

కాప్రా మండల పరిధి జవహర్ నగర్ లోని ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలను గురువారం రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. కాప్రా తహసీల్దార్ మతిన్ ఆదేశాల మేరకు ఆర్ ఐ సత్యనారాయణ సర్వే నెంబర్లు 44,381,420 లోని మల్కారం, సంతోష్ నగర్లో అక్రమంగా వెలిసిన నిర్మాణాలను జెసిపి సాయంతో కూల్చివేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మతిన్ మాట్లాడుతూ... జవహర్ నగర్ లోని ప్రభుత్వ భూములను అమాయక పేదలకు అమ్ముతు సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులపై ప్రత్యేక దృష్టి పెట్టామని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టండి

- **పానుగంటి బాబు వినతి**

**జవహర్ నగర్, సెప్టెంబర్ 10, (ప్రజాస్వరం):**

జవహర్ నగర్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని గురువారం మల్కాజ్గిరి జోనల్ కమిషనర్ సచిత్ గన్వర్ ను ఆయన కార్యాలయంలో జవహర్ నగర్ మాజీ కార్పొరేటర్ బిజెపి నాయకుడు పానుగంటి బాబు వినతి పత్రం అందజేశారు. మల్కాజ్గిరి ఈటెల రాజేందర్ సూచన మేరకు జవహర్ నగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు, కరెంటు పోల్లు ఏర్పాటు చేయాలని కమిషనర్ కలిసి తెలియజేశామన్నారు దీంతోస్పందించిన ఆయన జవహర్ నగర్ లో త్వరలో పర్యటించి పనులు చేపట్టేందుకు చర్యలు చేపడతామన్నారని పానుగంటి బాబు అన్నారు.



## కాంగ్రెస్ సర్కార్ తోనే గ్రామాల అభివృద్ధి

- **జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బాల్ రెడ్డి.**

**ములుగు సెప్టెంబర్ 10 (ప్రజస్వరం):-**

గ్రామ పంచాయతీల్లో పన్నుల చెల్లింపు నిధులపై గ్రామాలకే హక్కులు కల్పించడం గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చూపే శ్రద్ధకు నిదర్శనం అని సిద్దిపేట జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొన్యాల బాల్ రెడ్డి ధీమావ్యక్తం చేశారు. పంచాయతీ రాజ్ చట్ట సవరణ బిల్లుపై అసెంబ్లీలో ఆమోదం పొందడం పట్ల మండల పరిధిలోని క్షీరసాగర్ గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాల్ రెడ్డి మాట్లాడుతూ గత బిఆరెస్ పాలనలో గ్రామాల నుండి గ్రామ పంచాయతీ సేకరించిన నిధులను పంచాయతీ ఖాతాలో జమ చేస్తే రాష్ట్ర ప్రభుత్వ ఖజానా కింద జమ అయ్యేవన్నారు. కాగా లక్షల్లో గ్రామ పంచాయతీకి నిధులు ఉన్నట్లే కానీ ఆ నిధులను డ్రా చేసుకుని గ్రామాల అభివృద్ధికి ఉపయోగించుకునే హక్కులు మాత్రం పంచాయతీకి ఉండేవి కావని బాల్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ తీసుకున్న పంచాయతీ



రాజ్ చట్ట సవరణతో గ్రామాల అభివృద్ధికి మోక్షం లభించిందని ఆయన చెప్పారు. చట్ట సవరణతో గ్రామ పంచాయతీ అనుబంధంగా స్థానిక బ్యాంకుల్లోనే ఖాతాలు ప్రారంభించుకుని జమ అయిన పన్నులను గ్రామాల అభివృద్ధికి వాడుకునే వెసులుబాటు కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. చట్ట సవరణ బిల్లుకు శ్రీకారం చుట్టి అసెంబ్లీలో ఆమోదం పొందేలా కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పంచాయితీ రాజ్ శాఖామంత్రి సీతక్కకు సహచర మంత్రులకు జిల్లా సర్పంచుల,ప్రజల పక్షాన బాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# రైస్ మిల్లర్ల భద్రత -రైతుల భవిష్యత్తు

# కార్మికుల ఉపాధి కాపాడాలి..

- **మెదక్ కలెక్టరేట్ వద్ద జిల్లా రైస్ మిల్లర్ల మహా ధర్నా....**
- **ప్రభుత్వం వెంటనే మిల్లర్ల తో చర్చలు జరపాలి....**
- **రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి చంద్రపాల్....**
- **రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి వీరేశం...**

**మెదక్ సెప్టెంబర్ 10 (ప్రజా స్వరం)**



రైస్ మిల్లర్ల భద్రత, రైతుల భవిష్యత్తు, మిల్లుల్లో పని చేస్తున్న కార్మికుల ఉపాధిని కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా నిర్వహించారు. జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ధర్నా లో జిల్లాలోని పలువురు రైస్ మిల్లర్లు పాల్గొని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి చంద్రపాల్, రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి వీరేశం మాట్లాడుతూ ప్రభుత్వం, రైస్ మిల్లర్ల మధ్య సమన్వయం ఉండే విధంగా విధానాలను రూపొందించాలని కోరారు. మిల్లర్లపై తరచూ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్, టాస్క్ఫోర్స్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించడం వల్ల మిల్లర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆకస్మిక దాడులను వెంటనే నిలిపివేసి, మిల్లర్ల ప్రతినిధులతో ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) అగ్రిమెంట్ను ఇరు పక్షాలకు ఆమోదయోగ్యంగా ఉండేలా రూపొందించాలని కోరారు. మిల్లింగ్ ప్రక్రియలో వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని టెస్ట్ మిల్లింగ్ ద్వారా ఔట్ టర్న్ రేషియోను ఖరీఫ్, రబీ పంటలకు వేర్వేరుగా నిర్ణయించాలని సూచించారు. మిల్లింగ్ సమయంలో వచ్చే రిజెక్షన్ రైస్ను క్వింటాల్ కు 12 కిలోలుగా పరిగణించి, మిగిలిన బియ్యాన్ని మాత్రమే ప్రభుత్వానికి తీసుకునే విధంగా నిబంధనలు రూపొందించాలని కోరారు. రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను దృష్టిలో ఉంచుకుని క్వింటాల్ ధాన్యానికి మిల్లింగ్ చార్జీని రూ.150 కు పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పాత గన్ని బ్యాగుల ధరను రూ.11 గా నిర్ణయించాలని కోరారు. మిల్లర్లకు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నాయని, ముఖ్యంగా 2014 నుంచి రావాల్సిన సివిల్ సప్లయిస్ మిల్లింగ్ చార్జీలు, ట్రాన్స్పోర్ట్ చార్జీలు, డ్రైయేజ్ చార్జీలు, కస్టోడియన్ చార్జీలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మిల్లింగ్ ప్రక్రియలో ఎదురయ్యే వివిధ సమస్యల కారణంగా బకాయిలు చెల్లించలేక డిఫాల్ట్ అయిన మిల్లర్లపై విధిస్తున్న 25 శాతం పెనాల్టీ, 12 శాతం వడ్డీని పూర్తిగా మాఫీ చేయాలని కోరారు. అదేవిధంగా 2022-23 రబీ టెండర్ ధాన్యం ధరను న్యాయబద్ధంగా నిర్ణయించి మిల్లర్లకు నష్టం కలగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. రైస్ మిల్లులు రైతుల పంటను ప్రాసెస్ చేసి బియ్యంగా మార్చే కీలకమైన వ్యవసాయ అనుబంధ పరిశ్రమలని చంద్రపాల్ పేర్కొన్నారు. అందువల్ల రైస్ మిల్లులను వ్యవసాయ అనుబంధ సంస్థలుగా గుర్తించి 250 హెచ్పీ వరకు విద్యుత్ సరఫరాను ఎల్టీ కేటగిరీ కింద అందించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీల భారం పెరగడం వల్ల మిల్లర్ల పై తీవ్ర ఆర్థిక ఒత్తిడి పడుతోందని, ఈ అంశంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వం మిల్లులకు సరఫరా చేసే ధాన్యం నాణ్యత విషయంలో కూడా స్పష్టమైన విధానం పాటించాలని అన్నారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణమైన ఎఫ్ఏక్యూ ధాన్యాన్ని మాత్రమే మిల్లులకు సరఫరా చేయాలని, ఒకవేళ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేని ధాన్యం సరఫరా చేస్తే ఆ ధాన్యం నాణ్యతకు అనుగుణంగా బియ్యం రేషియోను నిర్ణయించాలని కోరారు. నాణ్యత లేని ధాన్యాన్ని సరఫరా చేసి, దానికి అనుగుణంగా బియ్యం రికవరీ చేయాలని మిల్లర్లపై ఒత్తిడి చేయడం సరికాదన్నారు. మిల్లర్ల లెక్కలను పూర్తిగా తేల్చి, వాస్తవంగా చెల్లించాల్సిన బకాయిలను నిర్ధారించి, వాటిని నాలుగు విడతలుగా చెల్లించే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వానికి నష్టం కలిగించిన వారితో, ప్రభుత్వ విధానాలు మరియు పరిస్థితుల కారణంగా నష్టపోయిన మిల్లర్ల ను ఒకే విధంగా చూడకూడదన్నారు. అదే విధంగా ఖరీఫ్ ధాన్యాన్ని పూర్తిగా రా రైస్ గా, రబీ ధాన్యాన్ని పూర్తిగా బాయిల్ రైస్గా మాత్రమే స్వీకరించే విధంగా ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని అమలు చేయాలని కోరారు. ధాన్యం రకం, నాణ్యత, పంట కాలాన్ని పరిగణనలోకి తీసుకుని మిల్లింగ్ విధానాలను రూపొందిస్తే రైతులకు, మిల్లర్లకు, ప్రభుత్వానికి ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఎఫ్సిఐ విధించే కఠినమైన నిబంధనల వల్ల కూడా రైస్ మిల్లర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చంద్రపాల్ పేర్కొన్నారు. వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ఎఫ్సిఐ నిబంధనలను కొంతమేర సడలించాలని కోరారు. రైతుల నుంచి ధాన్యం సేకరణ నుంచి బియ్యం ప్రభుత్వానికి అప్పగించే వరకు ప్రతి దశలో మిల్లర్లపై అనవసరమైన ఆర్థిక భారం పడకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైస్ మిల్లింగ్ పరిశ్రమతో ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మంది కార్మికులు, రవాణా రంగానికి చెందిన వారు, హమాలీలు, డ్రైవర్లు, ఇతర ఉపాధి వర్గాలు ఆధారపడి ఉన్నాయని తెలిపారు. మిల్లింగ్ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకపోతే దాని ప్రభావం రైతులతో పాటు కార్మికుల ఉపాధిపైనా పడే అవకాశం ఉందన్నారు. కాబట్టి ప్రభుత్వం మిల్లర్ల సమస్యలను కేవలం పరిశ్రమకు సంబంధించిన అంశంగా కాకుండా రైతులు, కార్మికులు, రవాణా రంగం, ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించిన అంశంగా పరిగణించాలని కోరారు. రైస్ మిల్లర్ల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి అసోసియేషన్ ప్రతినిధులతో చర్చలు జరపాలని, అన్ని డిమాండ్లపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని చంద్రపాల్ కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ మహా ధర్నాలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శివ రామ కృష్ణ, కౌడ శ్రీనివాస్, రాజేంద్ర ప్రసాద్, నగేష్, లక్ష్మణ్, రవీందర్, గౌరీ శంకర్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.





## దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన బిఆరెస్ నాయకులు

- **ఎర్రవల్లిని కెసిఆర్ వీడే వరకు నిరసన చేపడుతాం**
- **దళితుల చైతన్యం కోసం త్వరలోనే కార్యాచరణ**
- **జిల్లా ఎస్సీ సెల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పోతగల్ల రవీందర్**

**వర్గల్ సెప్టెంబర్ 10 (ప్రజాస్వరం):-**



అసెంబ్లీ సాక్షిగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై ఎమ్మెల్సీ తాత మధుసూదన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా దళితులు, దళిత సంఘాల నేతలు డప్పుల మోతతో ఎర్రవల్లిలోని కెసిఆర్ ఫాంహౌజ్ ముట్టడిస్తే ఆ రోడ్లను బిఆర్ఎస్ నేతలు పసుపు నీళ్లు, పాలతో శుభ్రం చేయడం సిగ్గుచేటని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పోతగళ్ళ రవీందర్, మాజీ ఎంపీపీ మోహన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, వర్గల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్గల్లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాలతోనే పసుపు నీళ్ల శుద్ధికరణ జరిగినట్లు తాము భావిస్తుండగా, దళితులను చైతన్యం చేసేందుకు త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా సమాజంలో ప్రతి శుభ, అశుభ కార్యాలకు దళితులు అవసరమని, అయితే కుల వివక్షత, అస్పృశ్యత, అంటరానితనం అంశాలను బిఆర్ఎస్ నేతలు తెరపైకు తెచ్చి దళిత సమాజం ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను దూషించిన నేతలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్న క్రమంలో పసుపు నీళ్ల శుద్ధికరణ తమను ఎంతో బాధిస్తోందని తెలిపారు. దళితుల ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచిన కేసీఆర్ ఆయన వెళ్లే ఎర్రవల్లి దారిలో దళితుల పాదం పడడాన్ని జీర్ణించుకోలేక పోతుండగా, కెసిఆర్ ను ఈ ప్రాంతం నుండి వెళ్లే వరకు దళితులు సంఘటిత పోరాటానికి సిద్ధం కావాలని కోరారు. దళితుల మనోభావాలు దెబ్బ తీసిన కేసిఆర్, ఆ పార్టీ నేతలకు దళిత సమాజం తగిన బుద్ధి చెప్పాలని, ఇందుకోసం పార్టీలకు అతీతంగా దళితులు కదలి రావాలని చెప్పారు. దళితులకు జరిగిన అవమానాన్ని దృష్టిలో పెట్టుకొని ఇక్కడి దళిత మేధావులు, ఉద్యోగ ఉపాధ్యాయులు, యువత, విద్యార్థులు కలిసి రావాలని వివరించారు.

## భాగ్యనగర్ కాలనీలో ఘనంగా ఎల్లమ్మ కళ్యాణం

**జవహర్ నగర్, సెప్టెంబర్ 10, (ప్రజాస్వరం):**

జవహర్ నగర్ భాగ్యనగర్ కాలనీలో గురువారం ఒంటెద్దు లింగస్వామి, ఒంటెద్దు వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు... అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అమ్మవారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషంగా ఉండాలని కోరుకున్నారు కార్యక్రమంలో నాయకులు కోటేష్ గౌడ్, బల్లి శ్రీనివాస్ గుప్తా, గజ్వేల్ శంకర్, డిఎస్ఎస్ వెంకటేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



